# సచిన్ "తప్పు" కో (చురకలు - 84) - by Parthu

Back Home

ఈ పేజీని పంపండి

cricket క్రీడాప్రపంచం లో వినిపిస్తున్న ఒకే ఒక మాట "సచిన్, ఇహ తప్పుకో".

సచిన్ అన్న పేరు తోనే సంచలనం మొదలయ్యింది Indian cricket లో. అదే సంచలనం నేటి కీ కొనసాగుతోంది. కాకపోతే పొగిడిన నోళ్ళే తెగుడుతున్నాయ్ ఇప్పుడు. గెలుపు ఎంత సహజమో, అలుపూ అంతే సహజం. ఎంతటి పరుగు పందెం ఆటగాడైనా కొంత కాలాని కి ఆగక తప్పదు అలుపుతో. నిస్సత్తువ తోనో, మిగతా వారి తో కలిసి పరిగెత్తాలన్న కుతూహలం తోనో పరిగెడితే పడక తప్పదు. ఇదే ప్రస్తుతం, వివిధ రంగాల లో రాణించి ఒక వెలుగు వెలిగిన, వ్యక్తుల కి జరుగుతున్నది.

తను పెంచుకున్న కీర్తి తన ముందే హారతి లా కరిగిపోతే ఎంత అవమానం! అలాంటి దుస్థితి తెచ్చుకునేంత వరకూ తమని తాము గుర్తించుకోలేని స్థితి లో ఎందుకు పడుతున్నారు వీళ్ళు అన్నది ఎప్పటి కీ యక్షప్రశ్నే!

ఇది రాయాలి అనిపించడాని కి కారణం సచిన్ అయినా, హెచ్చరికలు మాత్రం అందరి కీ.. ఇళయరాజా తో సహా!

సచిన్ ఎలాంటి ఆటగాడు అన్నది ఇప్పుడు చర్చించడం అనవసరం. మునుపటి లా ఆడుతున్నాడా? ఆడగలడా మునుముందు అన్నవే ముఖ్యం. దీని కి తోడు , ఇతని స్థానాని కి వేరే ప్రత్యామ్నాయం వుందా? అంతే! అతను సాధించిన century లూ, record లూ, సగటు లూ, sixer లూ, match winner ఆ కాదా అవన్నీ నిరూపించాల్సిన అవసరం లేదు. మునుపట్లా ఆడుతున్నడా? ఖచ్చితంగా "లేదు" అనే ప్రతి సగటు అభిమాని తో సహా అందరూ చెపుతారు. కారణాలు అనేకం, కాని అప్రస్తుతం.

ఈ విషయం సచిన్ కి తెలియదా? తెలుసు అనుకుందాం. "నన్నేమీ చెయ్యలేరు లే?" అన్న ధీమా లో వున్నడా? ఆ భ్రమలు ఈపాటి కి తొలిగివుండాలి. తెలిసీ, మునుపటి లా ఆడటాని కే ప్రయత్నిస్తూ, విఫలమవుతున్నాడు అనుకుంటే, నిజం గా ఆలోచించుకోవాలి తను జట్టు లో వుండటం ఎంత వరకూ సమంజసమో.

ఒకవేళ, "తను సరిగ్గా అడటం లేదు" అన్నది కేవలం విమర్శే అనుకుందాం. ఇంత రాద్ధాంతం జరగడం మొదటిసారి కనుక, Board తన కంటూ కొన్ని target లు ఇచ్చి prove చేసుకోమనాలి వచ్చే 1, 2 series ల లో. చేసుకోలేని పక్షం లో తీసివెయ్యాలి? ( కష్టాల్లో ఆదుకోవాలి, seniors ఆడాలి అన్నవి అందరి కీ వర్తించే target లు కనుక). World cup failure అన్నది మొత్తం team ది, ఏ ఒక్కరిదో కాదు కదా?

Seniors కి ఎంత బాధ్యత వుందో, జట్టు లో కొందరు seniors ని తప్పించి తీసికున్నందు కు juniors ఎంత లా శ్రమించి ఆడాలి? ఆడారా? లేదు. సచిన్ ఏ కాదు, Indian cricket team లో ఆడుతున్న వాడు అంటూ పెద్ద గా ఎవరూ లేరు. కానీ సచిన్ పేరే ఎక్కువ గా వినిపిస్తోంది.

అందుకు కారణం ఒకటే అనిపిస్తోంది "అంచనాలు".

"cinema అయినా, cricket అయినా ఒకసారి హీరో ముద్ర వేయించుకున్నాక ఎంతటి ముసలి హీరో అయినా సరే కుర్ర పిలన్, కుర్ర హీరోయిన్ ని కలవర పెడుతుంటే వచ్చి బాదాల్సిందే, లేకపోతే వొప్పుకోరు అభిమానులు! మా friend గాడు ఒకడు అలాంటి సందర్భాలలో హీరో కాస్త ఆలస్యం గా ఏవన్నా బజారు పనులు చూసుకుని వస్తే బావుండు రక్షించడానికి అని తెగ తాపత్రయ పడిపోయేవాడు. ఆలాంటి అభిమానులుంటే మంచిది అంచనాలు లేకుండా.

అసమాన ప్రతిభ వున్నప్పుడే అంచనాలు మొదలవుతాయి అవతలి వ్యక్తి మీద. ఆంచనాలు అందుకోవడం అన్నది సామాన్యమైన విషయం కాదు. ఒక లారా, ఒక సచిన్, ఒక ఇంజి లాంటి వాళ్ళు ముందే పంచభక్ష్య పరమాన్నాలు వడ్డించేసి చివరలలో వట్టి విస్తరి వేసేసరికి పిడ్డూరం గా అనిపించడం మొదలైంది.

ఆడగలడా మును ముందు?

ఏ ఆటగాడి మీద ఎలాంటి commitee ఇవ్వలేని హామీ ఇది. ప్రస్తుత తీరు ని బట్టి, రంజీలు, county లో చూపే ప్రతిభ ని బట్టి ఊహించడమే తప్ప వేరే కొలమానం లేదు కనుక, ఆడకపొవచ్చేమో అనే అనిపిస్తోంది. కాని చరిత్ర ఇంకోలా కూడా చెపుతున్నది. హెడెన్, జయసూర్య, స్టీవ్ వా వీళ్ళంతా వయసు ముదిరిన తర్వాత, చాల అనుభవం వుండి కూడా టీమ్ లోంచి తీసివేయబడి మళ్ళీ prove చేసుకుని వొచ్చినవారే.

కనుక "ఇహ ఆడలేడు" అని ఖరాఖండీ గా చెప్పటం కూడా అంత సబబు కాదు.

వేరే ప్రత్యామ్నాయం వుందా?

అందరూ, సచిన్ ఆడటం లేదు, తప్పుకో అని చెపుతున్నారు, బానే వుంది. తప్పుకుంటాడు లేదా తీసేస్తారు, కాని ఆడేవాడు వున్నడా అక్కడ అసలు అన్నదే పెద్ద ప్రశ్న. ప్రస్తుతాని కి లేడు అనే చెప్పాలి.

ఫలానా వాడు దేశవాళీ cricket లో పరుగుల వరద సృష్టించాడు, ఫలానా వాడు మొన్న under-21 టీమ్ లో Newzealand మీద చెలరేగి ఆడాడు, ఫలానా వాడు sixer లే అంత కు తక్కువ కొట్టడు, ఫలాన వాడిని చాపెల్ చిచ్చర పిడుగు అన్నాడు.... ఇలాంటి వి అన్నీ ప్రయోగించి చూసారు అస్త్రాలు ఒక్కటీ సరిగ్గా నిలిచినట్టు దాఖలాలు లేవు.

దినెష్ మొంగియా, కైఫ్, గౌతమ్ గంభీర్, దినేష్ కర్తీక్, రాబిన్ ఊతప్ప, ఇలా చెప్పుకు పోతే చాంతాడు అంత లిస్ట్ అవుతుంది ఈ స్థానం కోసం పోటీ పడే వాళ్ళలో ( అప్పటికీ సెహవాగ్, గంగూలి బాగా ఆడుతూ వున్నారనే అనుకుందాం, ఒక్క టెండూల్కర్ నే తీసివెయ్యాల్సి వస్తే అనే దానికి). మరి వీళ్ళ లో అందరి కీ కొద్దో, గొప్పో అవకాశం ఇచ్చారు. ప్రూవ్ చెసికో గలిగారా? లేదు అనే చెప్పాలి. వీళ్ళంతా రంజీ ల లో, county ల లో గ్రౌండ్ లు దున్నిన వాళ్ళే.

మరి సచిన్, మంజ్రేకర్, ద్రావిడ్, గంగూలి ప్రవేశించిన కొత్తల్లో ( శ్రీకాంత్, వెంగ్ సర్కార్, అమరనాథ్, అరుణ్ లాల్, రవి శాస్త్రి లాంటి వాళ్ళ కి ప్రత్యామ్నాయం గా), ఎలా ప్రూవ్ చేసుకున్నారు. మంజ్రేకర్, ద్రావిడ్ ని one-day లకి పనికి రావన్నారు? మంజ్రేకర్ నిజం చేసాడు, దాన్నే ద్రావిడ్ సవాలు గా స్వీకరించాడు. సచిన్ గురించి చెప్పనే అక్కర్లా, ఇచ్చిన ఒక్క అవకాశంతోనే అబ్దుల్ కాదిర్ లాంటి వాడికి ఆకాశం అంచులు చూపించాడు. One-day ఆట తీరు ని భారత్ కి కొత్త కోణం లో చెప్పాడు.

మరి ఈ కుర్ర గాంగ్ కి, 1-10 అవకాశాలు వచ్చినా జట్టు లో స్థానం నిలుపుకోలేకపోయారు. రాజకీయాలు ఒక్కటే కాదు, ఆట తీరు కూడా అంతంత మాత్రమే. మరి సచిన్ తీసేసిన జట్టు కు వొరుగుతున్నదేంటో తెలియడం లా.

సచిన్ తప్పుకోవడమో, తీసెయ్యడమో ఒక్కటే solution కాదు, కుర్ర సచిన్ లాంటి ఆటగాడు దొరకాలి. ఈ ప్రత్యామ్నాయం దిశగా చర్యలు బలోపేతం చెయ్యాలి. నిలకడ గా ఆడే నలుగురు దొరికినప్పుడు సచిన్ ని తొలగించే ప్రయత్నం చెయ్యడం మంచి ప్రక్రియ లా కనిపిస్తొంది. ఇలాంటి experiment చెసికొవడాని కి సచిన్ నే బలిపశువు గా వాడుకొవడం తప్పకుండా విడ్దూరమే.

మొన్ననే "ఈనాడు" లో చదివాను. స్టీవ్ వా అన్నట్టు "ఆటగాడు ముఖ్యం కాదు, ఆట ముఖ్యం" అని. అది ఆస్ట్రేలియా లాంటి దేశానికి ఏమో కానీ ఇండియా కి కాదు. ఎందుకంటే ఒక డేవిడ్ బూన్ పోతే ఒక మార్క్ వా తగులుతాడు, ఒక జెఫ్ మార్ష్ పోతే ఒక గిల్ క్రిస్ట్ చిక్కుతాడు, ఒక డీన్ జోన్స్ వెడితే ఇంకో మైఖెల్ బెవన్ వస్తాడు, ఒక అలెన్ బోర్డర్ కి ఒక రికీ పాంటింగ్, ఒక మెగ్రాత్ వెడతా అంటే ఒక బ్రెట్ లీ పుడతాడు ఇలా ఆటగాళ్ళు దొరుకుతారు కాబట్టి మీకు ఆట ముఖ్యం, ఇండియా పరిస్థితి అలా కాదు. కపిల్ వెళ్ళి కాలాలు దాటినా, అలాంటి డెవిల్ ఇంత వరకు దొరకలేదు, అలాంటిది ఇండియన్ టీమ్ పరిస్థితి. ఆట ఎంత ముఖ్యమో ఆటగాళ్ళూ అంతే ముఖ్యం ఇండియా కి. అలా చరిత్ర సృష్టించి, దేశాని కి పేరు తెచ్చిన ప్లేయర్ ని తియ్యడాని కి జంకు గల కారణం అదే.

అలానే ఇంకో కామెంట్ చేసారు ఇండియా టీమ్ ఓడిపోతే పిచ్ మీద పడతారు, మరి అవతల టీమ్ ఆడి గెలిచిన పిచ్ కూడా అదే గదా అని. మీరు చెప్పింది అక్షరాలా నిజమే. ఇదే లాజిక్ ని సచిన్ విషయం లో ఇంకో విధం గా ఉపయోగించి చూసుంటే తెలిసేది అతను ఎలాంటి ఆటగాడు అతన్ని అంత ఘాటు గా విమర్శించాల్సిన అవసరం వుందేమో తెలిసేది. అదే పిచ్ మీద సచిన్ సెంచురీ చేసి, మిగతా టీమ్ పరుగులు సాధించలేకపోయింది అంటే అర్ధం ఏమిటీ మీ లాజిక్ ప్రకారం? అలా 70 కి పైగా సెంచురీ లు, 25000 పరుగులు చేసిన సందర్భాలే చెపుతాయ్ అతను ఎలాంటి ఆటగాడో.

టీమ్ గెలవడం అన్నది ఒక్కడి వల్ల ఎప్పుడో జరుగుతుంది ఏ టీమ్ లో అయినా. రికీ పాంటింగ్ కి జహీర్, అగార్కర్, హర్భజన్ లాంటి బౌలర్ లని వేసుకుని ఆడితే తెలుస్తుంది, గెలవడం ఎంత కష్టమో. ఎప్పుడూ ఏ గిల్ క్రెస్టూ, హేడెన్ ఒక్కడూ ఆడి match winner లు అవగలరా? ఏమీ ఆడకుండానే 10 ఏళ్ళ కి పైగా వరల్డ్ రాంకింగ్ లో నంబర్ 1 గా వుండగలిగాడా సచిన్? మొన్నటి (2003) వరల్డ్ కప్ లో అత్యధిక పరుగులు (723) చెయ్యగలిగి వుండే వాడా? మరి అవే పిచ్ లు కదా మిగతా మీరు అనుకునే "ఇంకా చేవ" తగ్గని బాట్స్ మెన్ ఎందుకు చెయ్యలేకపోయారు?

సచిన్ విషయం ఇండియన్ క్రికెట్ టీమ్ కి, అభిమానులకీ ఇది నిజం గా పెద్ద సవాలు. అలాగే సచిన్ కి ఇది పరీక్షా సమయం. దురదృష్టవశాత్తూ తిరిగి మొదటి నుండీ ప్రూవ్ చేసుకోవాల్సిన దుస్థితి, తన స్వయంకృతాపరాధమే, కాదనలేం. తన ముందున్నవి రెండే. గేమా? షేమా?

స్టీవ్ వా దగ్గర నుండి ఇయాన్ చాపెల్ వరకూ అందరూ దుమ్మెత్తిపోస్తున్నారు. "సచిన్, నీ పని అయిపోయింది ఇక తప్పుకో" అని. వాళ్ళు చెప్పే దానిలో నిజం లేకపోలేదు. ఎంతటి గొప్ప వాడు అయినా, కాలానికి తలవొంచక తప్పదు. గౌరవం గా తప్పుకోవడమే మంచిది. ఒక దశలో ప్రభావం తగ్గడం అనేది అందరి జీవితాల లోనూ ఏదో రకం గా కనిపిస్తుంది. అలాంటప్పుడే ఆచి, తూచి నిర్ణయాలు తీసుకుని కీర్తి ని కాపాడుకోవాలి. అహంతానో, ఆలోచన లేకుండానో చేస్తే, పతనమవ్వడం (ఉన్న పేరు పోవడం) ఖాయం. ప్రతిభ ఆధారం గా పట్టం కట్టేవి అలానే వుంటాయి. నేను 1992 లో కంపెనీ sales పెంచా కదా అని 2002 లో దిగజారుస్తే ఒప్పుకోరు కదా, అప్పటిదప్పుడే. (కొన్ని మినహాయింపులు లేకపోలేదు). chess లో 40 ఏళ్ళ వాడు బానే అడుతున్నాడు కదా అనుకునే గేమ్ కాదు క్రికెట్. ఒళ్ళు సహకరించనప్పుడు ఓడలు బళ్ళు కాక ముందే సర్దుకుంటే మంచిది. లేదా, నేను సర్దుకునేవాడిని కాదు సత్తా వున్న వాడిని అని అనుకుంటే, తప్పులని సరి చేసుకుని విమర్శకుల నోళ్ళు మూయించేలా ఆడాలి.

ఈ రెండింటి లో ఏదో ఒకటి తొందరగా చేస్తే మాస్టర్ కి మంచిది. ఆయనే కాదు ఇళయరాజా విషయం లోనూ అంతే అనిపిస్తుంది. భవిష్యత్తు లో చిరంజీవి కీ అలా చెప్పించుకునే స్థితి రాకూడదని ఆశిస్తూ

పార్థా

---

మీ సూచనలూ సలహాలు రచయిత పార్థా కి తెలియచేయండి.
మీ అభిప్రాయాలు రచ్చబండ లో తెలియచేయండి